# మోకీలు మరియు తుంటి మార్పిడితో మెరుగైన జీవితం

వయస్సు పైబడే కొద్ది వచ్చే కీళ్ళ అరుగుదల వలన లేదా చిన్న వయస్సులోనే కీళ్ళవాతం, ప్రమాదాలు, హిస్టిరెక్టమి, కాల్షియం లోపాలు వలన... కారణాలు ఏవైనా కీళ్ళ అరుగుదల వలన నడక నరకప్రాయమై, చిన్న చిన్న పనులకు కూడా ఇతరులపై ఆధారపడుతుంటారు. ఇటువంటివారికి కీళ్ళ మార్పిడి శస్త్రచికిత్స పునర్జన్మ అని చెప్పవచ్చు.

## మోకీలు మార్పిడి శస్త్రచికిత్స ఎవరికి అవసరం?

1. కొన్ని నెలలుగా లేదా సంవత్సరాలుగా మోకాలు నొప్పి తగ్గక బాధపడుతుండటం.
2. 10 నిముషాలుకంటే ఎక్కువ సమయం నిలబడలేకపోవడం.
3. 500 గజాల కంటే ఎక్కువ నడవలేకపోవడం.
4. కొన్ని మెట్లు కూడా ఎక్కలేకపోవడం.
5. మోకాలు నొప్పులు ఎటువంటి మందులకు తగ్గకపోవడం.
6. ఎక్స్‌రేలో మోకీలు అరుగుదల చాలా ఎక్కువగా ఉండటం.




డా॥ కీర్తి పాలడుగు

ప్రముఖ మోకీలు, తుంటి శస్త్రచికిత్స మరియు ఆర్థరోస్కోపి నిపుణులు - శ్రీకర హాస్పిటల్స్

Ph: 9100049797, 040 - 4747 0000


పైన చెప్పిన సమస్యలు అన్నీ ఉన్నవారికి మాత్రమే మోకీలు మార్పిడి శస్త్రచికిత్స అవసరం పడవచ్చు.



## ఫాస్ట్‌ట్రాక్ అనస్థీషియా:-

ఇదివరకు ఇచ్చే అనస్థీషియా పద్ధతిలో ఆపరేషన్ తరువాత నొప్పులు ఎక్కువగా ఉండటం వలన పేషెంట్స్ రెండు రోజులు తరువాత గాని నడక మొదలు పెట్టేవాళ్ళు కాదు. కాని ఈ నూతన పద్ధతిలో అనస్థీషియా ఇచ్చి సర్జరి చేసిన వారిలో నొప్పి చాలా తక్కువగా ఉండటం, చాలామంది సర్జరి చేసిన రోజు సాయంత్రం నుండే నడక ఆరంభించడం మరియు రెండు రోజులలోనే డిస్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్ళటం జరుగుతుంది ఇలా మొదటి రోజు నుండే నడవడం వలన వారి ఆత్మవిశ్వాసం పెరిగి చాలా తొందరగా కోలుకోవడం గమనించదగ్గ విషయం. అంతేకాక వారు కొద్దికాలంలోనే వారి నిత్యావసర పనులు చేసుకోవడమేకాక, మెట్లు ఎక్కడం, వాహనాలు నడపటం ఆనందకరమైన విషయం

## సాధారణంగా తుంటి నొప్పి క్రింది కారణాల వలన వస్తుంది

**ఆస్టియో ఆర్థటిస్:** వయసు పైబడిన వారిలో ఎముకల రాపిడి వల్ల వచ్చే నొప్పి.

**రెమటాయిడ్ ఆర్థటిస్:** మృదులాస్థిని నాశనం చేసే రోగనిరోధక రుగ్మత. దీనిని కీళ్ళవాతం అని కూడా అంటారు. **ఏ. వి. ఎన్.:** తుంటి యొక్క ముఖ్య భాగంలో రక్త ప్రసరణ లేకపోవడం వల్ల వచ్చే రుగ్మత.

## శస్త్రచికిత్స ఎప్పుడు సిఫారసు చేయబడుతుంది?

1. తుంటి నొప్పి ప్రతీరోజూ తీవ్రంగా వేధిస్తున్నపుడు. 2. నడుస్తున్నపుడు, వంగినపుడు, మెట్లు ఎక్కినపుడు నొప్పి తీవ్రంగా ఉన్నపుడు. 3. విశ్రాంత సమయంలో కూడా నొప్పి వేధిస్తున్నపుడు. 4. తుంటి భాగం ధృడంగా లేనపుడు. 5. మందులు, ఫిజియోథెరపి, నడక వంటి చికిత్సల వల్ల కూడా నొప్పి తగ్గనపుడు. 6. తుంటి కీలు విరిగినపుడు

తుంటి మార్పిడిలో ఉపయోగించే కృత్రిమ కీలు అమరిక వల్ల పేషెంట్లు నొప్పి నుండి ఉపశమనం పొంది తమ రోజువారీ కార్యకలాపాలు నిర్వహించే సామర్థ్యం ఎన్నో రెట్లు పెరుగుతుంది. దీని వలన మెట్లు ఎక్కడం, వాహనం నడపగలగడం వంటి సాధారణ పనులు అన్నీ సులభతరమవుతాయి..

